క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 132/33 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

14న జాతీయ లోక్‌అదాలత్

భువనగిరిటౌన్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టులో భువనగిరి న్యాయవాదులు, జిల్లా పోలీస్ యంత్రాంగంతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట కోర్టు ఆవరణలో ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్‌జడ్జీ బి.సబిత, జూనియర్ సివిల్‌జడ్జీ ఎస్.శిరీష తెలిపారు. మంగళవారం కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులు, లీగల్ సర్వీసెస్ సభ్యులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. క్షణికావేశంలో జరిగిన నేరాలను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఐలు పి.మల్లయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఆలేరు : కేసుల పరిష్కారానికి కక్షిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఆలేరు సీఐ కొండల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న నిర్వహించనున్న లోక్ అదాలత్‌కు 30మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన

భువనగిరిటౌన్ : పట్టణంలోని 24వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు చల్లగురుగుల రఘుబాబు గంగరాజు సూర్యప్రకాష్, కమ్మ మల్లీశ్వరి వెంకట్, మహ్మద్ మసూద్, వార్డు ఆఫీసర్ రాధిక, సిద్ధేశ్వరి, వార్డు నాయకులు దొప్ప కుమార్, కమ్మ రమేష్, రత్నాపురం రాజు, రంకె భారతమ్మ, మైలారం క్రిష్ణవేణి, సిద్దేంకి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్ పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ ఉన్నారు.

'మత్తు'కు వ్యతిరేకంగా పోరాడాలి

యాదగిరిగుట్ట: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ పోరాడాలని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. మత్తు బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరుతూ మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో చేతిలో మైక్ పట్టుకుని వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, నో డ్రగ్, సేవ్ లైఫ్ అంటూ నినాదంతో ప్రజలకు కరపత్రాలు పంచారు.

ఘనంగా కల్యాణోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామ పరిధిలోని మెర్రికుంట తండాలో మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దిరావత్ వెంకటేశ్‌నాయక్, మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బండి కృష్ణగౌడ్, సామ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సత్యదేవసహిత అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా ఆలయంలో గణపతి హోమం నిర్వహించి ఎల్లమ్మ దేవతకు భోనం సమర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆలయ అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, రామాలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, ప్రతినిధులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

రాజాపేట : బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని భారత యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని మండల అధ్యక్షుడు మేకల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా మండల కేంద్రానికి చెందిన ఎర్రగోకుల వినోద్‌ను, బసంతపురం గ్రామానికి చెందిన మెండు భగవాన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం పాపిరెడ్డి, పుట్ట వీరయ్య, దాచపల్లి శ్రీనివాస్, భూర్గు శేఖర్‌రెడ్డి, గుజ్జ రామచంద్రం, శ్రీనివాస్, సాధనబోయిన శంకర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై నిర్లక్ష్యమెందుకు!

భువనగిరిటౌన్ : పరిశుభ్రత, ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం మున్సిపాలిటీల్లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలో పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డ్రెయినేజీలో పూడిక తీత పనులు చేపడుతున్నారు. కానీ పారిశుద్ధ్య పనులు చేపట్టే కార్మికులకు కావాల్సిన సామగ్రి ఇవ్వకుండానే పనులు చేయిస్తున్నారు. కనీసం చేతులకు గ్లౌస్ వేసుకోకుండానే కార్మికులు పనిచేస్తుండడంతో వారి ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉంది. అయినా అధికారులు అవేమీ పట్టకుండా కార్మికులతో పని చేయించుకుంటున్నారే తప్పా కార్మికుల ఆరోగ్యం గురించి ఆలోచన చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టే కార్మికులకు కావాల్సిన సామగ్రిని ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.





చేతులకు గ్లౌస్, కాళ్లకు షూ లేకుండా మురుగు కాలువ పూడిక తీస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

గుండాల : పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి స్వప్నవతి, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, తహసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్‌రావు, ఎంపీవో సలీమ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సంగి వేణుగోపాల్, ఇమ్మడి దశరథ గుప్తా, ఈరసరపు యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందచేస్తున్నామన్నారు. సింగారం గ్రామానికి మందుల వెంకటయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, డైరెక్టర్ పాశం పావని, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, తహసిల్దార్ వి. లావణ్య, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కండడి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మోటకొండూర్ : ప్రతిఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి, ఈరసరపు యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, గంగపురం మల్లేష్, కొంతం మోహన్‌రెడ్డి, తండ పాండురంగయ్య గౌడ్, భాస్కరుణి రఘునాథరాజు, తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, భూమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

వలిగొండ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలన్నారు గత ప్రభుత్వం కమీషన్ల కోసం కూలిపోయే ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల కూపంలోకి నెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, వలిగొండ పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, నాయకులు గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, బాధరాజు బాల్ నర్సింహా, గుట్టం లక్ష్మారెడ్డి, బద్దం సంజీవ రెడ్డి, పబ్బు ఉపేందర్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాజేశ్వర్, వంగాల అశోక్, పలుసం సతీష్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కితే ఊరుకోం

యాదగిరిగుట్ట: ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కితే ఊరుకోమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంతర్ రెడ్డి తాను బీజేపీ స్కూల్లో చదువుకున్నానని, టీడీపీలో కళాశాల పూర్తి చేసుకుని, కాంగ్రెస్‌లో ఉద్యోగం చేస్తున్నానని మాట్లాడడం తగదన్నారు. రాష్ట్రంలో నూతనంగా కంపెనీలు పెడితే సహకరిస్తామని, కానీ పర్యావరణాన్ని దెబ్బతీసే కంపెనీలకు అనుమతులు ఇస్తే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. శిక్షణ తరగతుల్లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ. జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, కల్లూరు మల్లేశం, మాటూరు బాలరాజు, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, బబ్బురి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరయ్య

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

గుండాల : స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సుపరిపాలన చేస్తుందన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రొయ్యల ఉపేందర్, మడూరి శ్రీనివాస్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, సాయి యాదవ్, మహేంద్రాచారి, అండెం నర్సిరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగళి విజయ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, సోమనర్సయ్య, రమేష్, సోమయ్య, బాలయ్య, చంద్రశేఖర్, సురేష్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఉట్కూరి అశోక్ గౌడ్

ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి సారూ..

- అధికారులకు పారుపల్లి వికలాంగులు విన్నపం
- తొలి విడత జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆందోళన

రాజాపేట : ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో గుడిసెల్లో నివసించే వారికి, వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్నా ఎంపిక జాబితాలో అర్హులకు చోటు దక్కడం లేదు. వివరాల్లోకి వెళితే రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు బండ శ్రీలత భర్త రాములు కూడా మూగవాడు. వీరికి ఇద్దరు కుమారులు వర్షిత, ఉదిత్‌లు ఉన్నారు. ఉదిత్ కూడా మానసిక, శారీరక వికలాంగుడు. రాములు కూలి పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. కాగా వీరు ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉండటానికి పెంకుటిల్లు ఉండగా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందన్న ఆశతో దాన్ని కూల్చివేశారు. ఇదే గ్రామానికి చెందిన వికలాంగుడు కుందెళ్ల మల్లేశం, భార్య లావణ్య వికలాంగురాలు. మల్లేశం పదేళ్లుగా గ్రామ పంచాయతీ వాటర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వ ఇల్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరు ఇరువురు వికలాంగులైనప్పటికీ మొదటి దశలో ఇల్లు మంజూరు కాకపోవడంతో అధికారులను ఆశ్రయించారు. నిమమైన లబ్ధిదారులందరికీ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెపుతున్న అధికారులు మాత్రం అర్హులైన వారిపేర్లు జాబితాల్లో చేర్చడంలో పూర్తిగా పక్షపాతం చూపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఇంటిని నేలమట్టం చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం చూస్తున్న వికలాంగులు

పంటల సాగులో యూరియా వాడకం తగ్గించాలి

సంస్థాన్ నారాయణపురం: పంట సాగులో యూరియా వాడకం తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత డాక్టర్ స్పందన్‌భట్ అన్నారు. మంగళవారం మండలంలోని గుజ్జ గ్రామంలో రైతు ముగింట్లో శాస్త్రవేతలు కార్యక్రమం నిర్వహించినారు. సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఏఓ వర్షితరెడ్డి, ఏఈఓ రవితేజ, శివకుమార్, పీఏసీఎస్ డైరక్టర్ ముత్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

చౌటుప్పల్ : పంట మార్పిడితో అధిక దిగుబడులు వస్తాయని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ భద్రునాయక్, డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఉద్యానవన అధికారి కవిత పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం : సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త స్పందనభట్

భారతి సిమెంట్ సంస్థ సేవలను వినియోగించుకోవాలి



తాపీ మేస్త్రీలకు బహుమతులు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

బీబీనగర్: భారతి సిమెంట్ సంస్థ సేవలను వినియోగించుకోవాలని సంస్థ సీనియర్ టెక్నికల్ ఇంజనీర్ శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సాయితేజ సిమెంట్ ట్రెడర్స్ వద్ద తాపీ మేస్త్రీలతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్ 5స్టార్ గ్రేడ్‌నే తెలంగాణలో విడుదల చేసిందని అన్నారు. భారతి సిమెంట్ వాడే వినియోగదారులకు ఉచితంగా సాంకేతిక సహకారం ఉంటుందని ఇంజనీర్లు సైట్ వద్దకు వస్తార తెలిపారు. మార్కెట్‌లో ఇతర సిమెంట్ బ్యాగ్‌లతో పోలిస్తే రూ. 20 భారతి సిమెంట్ బ్యాగ్ అధిక రేటు ఉంటుందన్నారు. అనంతరం తాపీ మేస్త్రీల రూ.1లక్ష విలువ గల ప్రమాద బీమా బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో భారతి సిమెంట్ డీలర్ పలుగుల శ్రీనివాస్, సేల్స్ ఆఫీసర్ రజినీకాంత్ తదిరతులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

భూదాన్‌పోచంపల్లి : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఏడీఏ ఎస్. నీలిమ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓలు పద్మ, శైలజ తదితరులు ఉన్నారు.

బస్సు చార్జీలు పెంచొద్దు

ఆలేరు: ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచొద్దని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్డేమాన్ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు.

వెల్లంకిలో బడిబాట

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పల్లె మోహన్‌రెడ్డి ఏపీసీ చైర్మన్ సులోచన, ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి, సువర్ణ, మాధవి పాల్గొన్నారు.

అంబిటస్ స్కూల్ ఎదుట ధర్నా

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో వలిగొండరోడ్డులోని అంబిటస్ స్కూల్ ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు దాసరి ప్రకాష్, కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నారన్నారు. కాగా ఎస్ఎఫ్ఐ నాయకుల ఫిర్యాదుతో అంబిటస్ పాఠశాలలోని పుస్తకాలను అధికారులు సీజ్ చేశారు. కార్యక్రమంలో మనోజ్, డి.శ్రావణ్, వరుణ్, కిషోర్, జయంత్, వెంకట్, సిద్దు, మహేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులుఏవీకిరణ్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న హైదరాబాద్ లోని ఇందిరాపార్కులో అఖిలపక్ష ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పగడాల శివ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పోతగల్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, పాక లింగస్వామి, బోదాసు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ఎక్స్ రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆ గ్రామానికి చెందిన దాత బండారి ప్రభాకర్ రూ.50 వేల విరాళాన్ని మంగళవారం ఎస్ఐ డి.నాగరాజుకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, రాములు, ప్రముఖులు దొండ పవన్, గనగాని రాజేష్, రాచకొండ మల్లేష్, తాండ్ర నారాయణ, స్వామి పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం, రహీంఖాన్‌పేటలో మంగళవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు దేవేంద్ర, శంకర్, రాము, లింగస్వామి, భాస్కర్, బుచ్చిబాబు, రామకృష్ణ, అశోక్, నితిన్, మంజుల, మాధవి పాల్గొన్నారు.

వంటలో నాణ్యత.. పాఠశాలల పరిశుభ్రత పాటించాలి

గుండాల: మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ లింగయ్య, ఉపాధ్యాయులు జంపాల రాజు, కె.వీరేశం, ఎ.లింగయ్య, మత్స్యగిరి, స్వప్నలత, శౌరి, ప్రియాంక, శ్రీధర్ పాల్గొన్నారు. స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ మన్నె అగ్గిరాములు జి.అమరేందర్, బాలరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీ నిర్వహకులకు, స్కావెంజర్లకు మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, రమేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : తుర్కపల్లి, దత్తాయిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోద్యాయుడు శ్రీనివాస్. సీహెచ్, స్వరూపరాణి, మంజుషారాణి, భాస్కర్, వీరాస్వామి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాలతి, ఆర్పీ శ్రీశైలం, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీనువాస్, నవిత, వీరాస్వామి, చందర్, భాస్కర్, జహంగీర పాల్గొన్నారు.



రామన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ జ్యోతి

కిచెన్ గార్డెన్‌లపై దృష్టిపెట్టాలి

ఆలేరు: పాఠశాలల ఆవరణలో కిచెన్‌గార్డెన్‌ల ఏర్పాటుపై దృష్టిసారించాలని ఆలేరు ఎంఈఓ ఎర్ర లక్ష్మి సూచించారు. మంగళవారం ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు జ్యోతిరాజు, మంజుల, వేణుగోపాల్, ఆర్పీ శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, ఎల్‌డీఏ రాధిక, ఎంఐఎస్ చైతన్య, సీఆర్‌పీ తిరుపతి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, స్కావెంజర్లకు మంగళవారం శిక్షణ కార్యక్రమంలో ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి, ఉపాధ్యాయులు, డీఆర్‌పీ సిలువేరు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల స్కావెంజర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్ , ఎన్ భరత్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామలింగం తెలిపారు. మంగళవారం పట్టణంలోని పలు పాఠశాలలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి పరిశీలించారు.


ఎమ్మెల్యేపై ఆరోపణలు అవాస్తవం

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై వైరల్ అవుతున్న వీడియోపై మోత్కూరు వైన్స్ షాపుల యజమానులు, కాంగ్రెస్ నాయకులు స్పందించారు. మంగళవారం మోత్కూరులో ఎలగందుల స్వామి, బద్దం నాగార్జున్‌రెడ్డి, కొణతం శ్రీను, చిలుకూరు పాపయ్యలు విలేకరులతో మాట్లాడారు. 14 నెలల కిందట మేము కాంగ్రెస్ నాయకులుగా ఎమ్మెల్యే సామేల్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశామని తెలిపారు. మాతో పాటు బాల ఉగ్ర నరసింహ స్వామి వైన్ షాపు మాజీ భాగస్వామి, గ్యాస్ డీలర్ రంగయ్య ఉన్నారన్నారు. మాకు తెలియకుండా ఆయన ఆ సమయంలో వీడియో తీశారని. వీడియోలో ఉన్న రంగయ్య 8 నెలల కితం తన 25 శాతం వాటాను వదిలి వైన్ షాపు నుంచి పూర్తిగా తప్పుకున్నాడని తెలిపారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఆ వీడియోను పెట్టి ఎమ్మెల్యే సామేల్ పేరును దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై మేము పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చింత గణేష్, సురేష్, మల్లారెడ్డి, అనిల్, శ్రీను, నర్సింహ, సోమయ్య, పాలోజు శేఖరాచారి, రవి, బయ్యని రాజు, స్వామిరాయుడు పాల్గొన్నారు.

మద్యం దుకాణంపై దాడి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బాలదుర్గ లక్ష్మీనర్సింహస్వామి వైన్స్ సిబ్బందిపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై మద్యం దుకాణాల వద్ద మామూళ్ల వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు మంగళవారం స్థానికంగా దుమారం రేపాయి. కాగా ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న వీడియోను ఈ వైన్స్‌కు సంబంధించిన వ్యక్తులు తీశారన్న అనుమానంతో వైన్స్ సిబ్బందిని బయటకు నెట్టేసి, దుకాణానికి తాళం వేసి వెళ్లిపోయినట్లు అనుమానిస్తున్నారు. మద్యం దుకాణాన్ని ఎక్సైజ్ ఎస్ఐ సత్యానారాయణ పరిశీలించారు. సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేయమని వైన్స్ యజమానులకు సూచించినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ మున్సిపల్ కన్వీనర్‌గా బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి



చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ మున్సిపల్ కమిటీ కన్వీనర్‌గా లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, మల్లేష్, ఎం.దయాకర్‌చారి, శంకర్‌రెడ్డి, తాదూరి పరమేష్, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీ కమిటీల ఎన్నిక

భువనగిరి : బీజేపీ పట్టణ కమిటీని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం మంగళవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఊదరి లక్ష్మీ, యాట వెంకటేష్, కోళ్లోజు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా రాళ్లబండి కృష్ణాచారి, ఉడుత భాస్కర్, కార్యదర్శులుగా ఇండ్ల సత్యవతి, గుల్లన తిరుమలేష్, కోలిచెలిమి మల్లికార్జున్, కోశాధికారిగా నరాల రమేష్ ఎన్నికయ్యారు.

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో మంగళవారం బీజేపీ పట్టణ, మండల కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండల నూతన కమిటీలను ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా మందోజు నరేష్, జిల్లా భానుచందర్, ఉపాధ్యక్షులుగా బోడ రాధా, గౌళికార్ జవహర్, కోశాధికారిగా మిట్ట వీరేశంగౌడ్, కార్యదర్శులుగా దొమ్మాట ప్రభాకర్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, పలుగుల సురేష్‌లను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా ఏలూరు సత్యనారాయణ, కటకం మనోహర్, కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ నారాయణ, గోపగాని ప్రసాద్, కార్యదర్శిగా చింతల సునిత, సుంచు శ్రావణ్, పసుల మహేష్, కోశాధికారిగా సారాజి లక్ష్మయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, లెంకలపల్లి శ్రీనివాస్, బందారపు మల్లేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దేశబోయిన నాగరాజు, మద్ది నరేందర్, తోట సరస్వతి, ప్రధాన కార్యదర్శులుగా కొత్తోజు నవీన్‌కుమార్, లింగాల నర్సింహ గౌడ్, కార్యదర్శులు పొట్లచెరువు సువాసిని, పోగుల శ్రీనివాస్, పోగుల యాదగిరి, కోశాధికారిగా మారాటి కుమారస్వామిల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, అరుణ, శ్యాంసుదర్, రెడ్డి, మేకల ఇమ్మానియల్ ఉన్నారు.